RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం

వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ఆంధ్రప్రదేశ్ సంచిక01 సంపుటి206 పేజీలు 04సోమవారం12 జనవరి2026

# సినీ నటులపైనా కక్షసాధింపు

**మన సాక్షి గొంతుక డెస్క్** మీ పేరు మర్చిపోయినందుకు మొన్న ఒక హీరోను వేధించి జైలుకు పంపారు. నిన్న.. వచ్చేది కేసీఆర్ ప్రభుత్వమే అన్నందుకు మరో హీరోపై కక్షగట్టి ఆయన సినిమా రేట్ల పెంపునకు అనుమతించలేదు. సినీ నటులపైనా రేవంత్‌రెడ్డి సర్కార్ కక్షసాధింపు చర్యలకు పాల్పడుతోంది‘ అని మాజీ మంత్రి హరీశ్‌రావు ఆరోపించారు. పాలకుడు అనే వాడు పాలసీతో ఉండాలి తప్ప, పగతో ఉండకూడదు. ఇది ప్రజాపాలన కాదు. మీ పాపిష్టి పాలనకు పరాకాష్ట‘ అని ఆదివారం ‘ఎక్స్‘ వేదికగా ఆయన తీవ్రంగా విమర్శించారు. ‘మీకు నచ్చినోళ్లయితే రూ.600 టికెట్ రేటుకు అనుమతి ఇస్తారా? వారం రోజులు రేట్లు పెంచుకోవచ్చని రెడ్ కార్పెట్ వేస్తారా అని నిలదీశారు. నటులపై రేవంత్ సర్కార్ క్షక్షసాధింపు ధోరణిలో ఉందంటూ నటులు అల్లు అర్జున్, ప్రభాసల పేర్ల ను పరోక్షంగా పేర్కొన్నారు






## భూ భారతి క భూ హారతిగా

**మన సాక్షి గొంతుక డెస్క్** భూ భారతి కాస్త భూ హారతిగా మారిపోయిందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ‘ఎక్స్‘లో పేర్కొన్నారు. అత్యంత లోప భూయిష్ఠంగా రూపొందించిన సాఫ్ట్ వేర్‌ను ఉపయోగించుకొని కొందరు కేటుగాళ్లు ఏకంగా పోర్టల్‌కే కన్నమేశారని ఆరోపించారు.ఒక్కటి కాదు రెండు కాదు ఏకంగా రూ.42 కోట్లు కొల్లగొట్టారని.. ఇవి రెండు జిల్లాల్లో వెలుగు చూసిన అక్రమాలు మాత్రమేనని.. గుట్టుచప్పుడు కాకుండా అక్రమాలు మింగింది ఇంకా ఎంత ఉన్నదోనని అనుమానం వ్యక్తం చేశారు. ధరణిని బంగాళాఖాతంలో పడేసి పటిష్టమైన భూ భారతి చట్టం తీసుకువచ్చామని సీఎం నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు చేస్తున్న ప్రకటనలన్నీ ఉత్తి ఆర్భాటమేనని తేలిపోయిందని పేర్కొన్నారు.

# తలసేమియా రహిత తెలంగాణ సాధిద్దాం

మన సాక్షి గొంతుక డెస్క్ దేశంలోనే మొట్టమొదటి తలసేమియా రహిత రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దేందుకు కలిసికట్టుగా పనిచేద్దామని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ పిలుపునిచ్చారు. తలసేమియా, సికిల్ సెల్ రోగులందరికీ పెన్షన్ అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.తలసేమియా, సికిల్సెల్ ఎనీమియా, హీమోఫీలియా వంటి వ్యాధులు కేవలం వైద్యపర నిర్ధారణలు మాత్రమే కావనీ, అవి బాధిత కుటుంబాలను, సమాజాన్ని జీవితకాలం వెంటాడే తీవ్రమైన సవాళ్లు అని ఆవేదన వ్యక్తం చేశారు. మేనరికం పెండ్లీండ్ల వల్ల తల్లిదండ్రుల నుంచి పిల్లలకు ఈ జన్యుపర వ్యాధులు సంక్రమించే ప్రమాదం ఎక్కువగా ఉందని వివరించారు. దానిని నివారించడానికి ముందస్తు స్క్రీనింగ్, కౌన్సిలింగ్, సామాజిక అవగాహన కల్పించడమే సరైన మార్గమనీ, నివారణే అత్యుత్తమ చికిత్స అని ఆయన నొక్కి చెప్పారు.





## ఆన్ లైన్ లో ప్రకటనలకు చెక్

మన సాక్షి గొంతుక డెస్క్ ఇబ్బందులను గమనించిన ప్రభుత్వం, వినియోగదారుల ప్రయోజనాలే పరమావధిగా సరికొత్త చట్టాన్ని తీసుకువచ్చింది. ఇకపై ఏ వీడియోలోనైనా ప్రకటన ప్రారంభమైన కేవలం ఐదు సెకన్లకే ‘స్కిప్‘ ఆప్షన్ కచ్చితంగా కనిపించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది.ఈ కొత్త నిబంధన కేవలం యూట్యూబ్‌కు మాత్రమే పరిమితం కాకుండా, అత్యంత ప్రజాదరణ పొందిన ఇన్‌స్టాగ్రామ్ మరియు టిక్‌టాక్ వంటి యాప్‌లకు కూడా వర్తించనుంది. బలవంతంగా ప్రకటనలను చూపించడం ద్వారా వినియోగదారుల స్వేచ్ఛను హరించకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ కఠిన నిర్ణయం తీసుకుంది. దీనివల్ల నిమిషాల తరబడి యాడ్స్ చూడాల్సిన అవసరం తప్పనుంది. ఫిబ్రవరి 15వ తేదీ నుండి ఈ కొత్త నిబంధనలు అధికారికంగా అమలులోకి రానున్నాయి

## రెండు లక్షల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇవ్వాలి



మన సాక్షి గొంతుక డెస్క్ నిరుద్యోగులకు విద్యార్థులకు ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు వెంటనే ఇవ్వాలిఅనిభారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు.తూతూ మంత్రంగా కేవలం మీడియా హెడ్లైన్ల కోసం ఇచ్చిన జాబ్ క్యాలెండర్ పైన దృష్టి సారించి దాన్ని అమలు చేయాలి. వరుసగా దిల్సుఖ్ నగర్, ఆర్టీసీ క్రాస్ రోడ్ తోపాటు అనేకచోట్ల విద్యార్థులు, నిరుద్యోగులు చేస్తున్న ఆందోళనలను పట్టించుకోవాలి. ఆర్టీసీ క్రాస్ రోడ్ లో బట్టల షాపు ప్రారంభోత్సవానికి పోయిన రేవంత్ రెడ్డి పక్కనే గతంలో రాహుల్ గాంధీ నిరుద్యోగులతో సమావేశమైన గాంధీనగర్ కి ఎందుకు పోలేకపోయిండు. బిఆర్ఎస్ ఇచ్చిన ఉద్యోగాలకు నియామక పత్రాలు ఇచ్చి తాము ఇచ్చినట్టు చెప్పుకుంటున్నారు. అబద్ధాలు ఎక్కువ రోజులు నడవవు. ఇచ్చిన హామీలను అమలు చేయాలని అడిగితే రేవంత్ రెడ్డి తనకు తెలిసిన భాషలో మాట్లాడుతున్నారు. హామీలను అమలు చేయమన్నందుకు ప్రతిపక్షాలను ప్రజలను ప్రతి ఒక్కరిని బూతులతో తిడుతున్నారు,అని అన్నారు.

## తప్పు ఒప్పుకున్న ఎక్స్..




మన సాక్షి గొంతుక డెస్క్ ఎక్స్‌లోని ఏఐ అసిస్టెంట్ గ్రోక్ ఏఐను వాడి కొందరు అసభ్య, అశ్లీల, చట్టవిరుద్ధంగా సృష్టించిన కంటెంట్‌ను తక్షణమే తొలగించాలని కేంద్రం ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో చర్యలు చేపట్టిన ఎక్స్.. 3500 పోస్టులను బ్లాక్ చేసింది. అంతేకాకుండా 600 ఖాతాలను డిలీట్ చేసింది. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వ వర్గాలు వివరాలు వెల్లడించాయి.

# జనవరి 18న క ఖమ్మం కు లక్షలాదిగా తరలిరండి



**మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ జనవరి 11**
హైదరాబాద్ భారత గడ్డపై సిపిఐ కి వందేళ్ళు పూర్తి చేసుకున్న సందర్భంగా జనవరి 18 న ఖమ్మంలో జరిగే చారిత్రక బహిరంగ సభకు లక్షలాదిగా తరలిరావాలని సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు పిలుపునిచ్చారు ఆదివారం నాడు ఆయన వివిధ మండలాల సిపిఐ కార్యదర్శులు జిల్లాస్థాయి ప్రజాసంఘాల బాధ్యుల తో కలసి మాట్లాడుతూ.ఎక్కడ సమస్య ఉంటే అక్కడికి సిపిఐ పార్టీ వెళ్లి ఆ సమస్య పరిష్కారం అయ్యేంతవరకు కలబడి, నిలబడి పోరాటం చేస్తుందని ఆ పోరాట చరిత్ర పునాది గానే గత వందేళ్లు గా అధికారంలోకి రాకపోయినా దేశంలోని అన్ని రాష్ట్రాల్లో విస్తరించి ఉన్న ఏకైక వామపక్ష పార్టీ సిపిఐ అని, కార్మిక కర్షక విద్యార్థి యువజన రైతు మహిళ ప్రజా సంఘాలను నిర్మించి వారి హక్కులకై నినదించి రాజీలేని పోరాటాలు కొనసాగించి ఈ శతాబ్దంలో ఎన్నో పోరాటాలు ఎన్నెన్నో త్యాగాలు ఎంతోమంది అమరవీరుల రక్తతర్పణంతో ఎన్నో విజయాలు సాధించి భారత దేశ రాజకీయ చరిత్రలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న సిపిఐ పార్టీ శతవార్షికోత్సవాల ముగింపుకు ప్రపంచంలోని 40 దేశాల్లోని ప్రతినిధులు హాజరవుతున్నారని దేశవ్యాప్తంగా లక్షలాది మంది కార్యకర్తలు ఈ బహిరంగ సభకు తరలివస్తున్నారని అందువల్ల ఉమ్మడి నల్లగొండ జిల్లా నుంచి అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని ఇంటికో మనిషి వీధికో బండి బయటకు రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు వారి వెంట మండల సిపిఐ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి పాలకవీడు మండల సిపిఐ కార్యదర్శి ముల్ల జానయ్య ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను మహిళా సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ లక్ష్మి, బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమ్రరాజు వెంకట్, ఏఐటీయూసీ నాయకులు ముత్యాల భాస్కర్ ఏఐవైఎఫ్ పట్టణ అధ్యక్షుడు పరికె భరత్, తదితరులు పాల్గొన్నారు.

## సినిమా టికెట్ల రేట్లపై కమిషన్ల దందా కొనసాగుతుంది.. హరీష్ రావు




**మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ జనవరి 11**
హైదరాబాద్ తెలంగాణ రాష్ట్రంలో సినిమా టికెట్ల రేట్లపై కమిషన్ల దందా కోనసాగుతుందని ఎన్నికల్లో ఓడిపోయి రాజ్యాంగేతర శక్తిగా ఎదిగిన ఒక వ్యక్తి సినిమా టికెట్ల రేట్లు ను శాసిస్తున్నారని కమిషన్ల రూపంలో కోట్ల రూపాయలు వసూలు చేస్తున్నారని హరీష్ రావు ఆరోపించారు. ఈ వివరాలన్నీ త్వరలోనే ఆధారాలతో సహా బయటపెడతానని ఆయన అన్నారు. ఈ కమిషన్ల దందాపై గవర్నర్ చొరవచూపి విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. ఓవైపు టికెట్ ధరలు పెంచుతూ జీవో ఇస్తారు అని మరోవైపు సినిమాటోగ్రఫీ మంత్రి ఏమో తనకు ఈ విషయమే తెలియదు అంటారు అసలు రాష్ట్రంలో పాలన ఉందా ఇదేం పాలన అంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై కాంగ్రెస్ ప్రభుత్వం పై హరీష్ రావు మండిపడ్డారు. సినిమాలకు సంబంధించి టికెట్ల విషయంలో సినిమాటోగ్రఫీ మంత్రికి తెలియదని మాట్లాడడం ఎంతవరకు కరెక్ట్ అని మరి ఎవరు ఈ టికెట్ల రేట్లు పెంచుకోనీకి జీవోలు పాస్ చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. వివరాలన్నీ త్వరలోనే బయటపెడతానని హరీష్ రావు అన్నారు.

# మహేశ్వరం నియోజకవర్గాన్ని ప్రత్యేక జోన్ చేసేందుకు కృషి: కేఎల్ఆర్



**( మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం జనవరి 11:)**రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని తుక్కుగూడ కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో కేఎల్ఆర్ మాట్లాడుతూ... జిహెచ్ఎంసిలో విలీనం చేసిన నాదర్ గుల్, బడంగ్ పేట, బాలాపూర్ డివిజన్లను హైదరాబాద్ స్థాయిలో అభివృద్ధి చేసేందుకు కసరత్తు చేస్తున్నామని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి చెప్పారు.త్వరలో డివిజన్ల వారీగా పార్టీ పదవులను భర్తీ చేయనున్న నేపథ్యంలో... నాదర్ గుల్, బడంగ్ పేట డివిజన్ల కాంగ్రెస్ సీనియర్ నాయకులు, వివిధ విభాగాల నేతలు తుక్కుగూడ కార్యాలయంలో కేఎల్ఆర్ తో భేటీ అయ్యారు.ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ... పార్టీ పదవుల్లో సామాజిక సమీకరణ, సీనియార్టీ, పనికి చేసే నాయకులకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలని నాదర్ గుల్ కాంగ్రెస్ నేతలకు సూచించారు.యువజన కాంగ్రెస్ కు జిహెచ్ఎంసి ఎన్నికల్లో అవకాశం?త్వరలో జరగనున్న జిహెచ్ఎంసి ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ కు అవకాశం కల్పించాలని కెఎల్ఆర్ ను... ఆ విభాగం మహేశ్వరం నియోజకవర్గం అధ్యక్షులు సుభాన్ యాదవ్ కోరారు. ఆయన అభ్యర్థనపై స్పందించిన కిచ్చెన్న... టీపీసీసీ సహా పార్టీ అధినాయకత్వం దృష్టికి తీసుకెళ్లి తప్పకుండా అవకాశం కల్పిస్తామని హామీ ఇచ్చారు.రిజర్వేషన్లు ఏవైనా హస్తందే హవాపాత బడంగ్ పేట కార్పొరేషన్ పరిధిలో మూడు డివిజన్లల్లో పార్టీ పదవులు భర్తీ తర్వాత... జిహెచ్ఎంసి ఎన్నికలపై దృష్టి పెట్టాలని నేతలను కిచ్చెన్న కోరారు.మహేశ్వరం నియోజకవర్గం సహా పక్క నియోజకవర్గాల డివిజన్లను కలుపుతూ... ప్రత్యేక జోన్ ఏర్పాటు చేసే ప్రక్రియను పరిశీలిస్తున్నట్లు లక్ష్మారెడ్డి.. కాంగ్రెస్ నేతలకు వివరించారు.ఈ కార్యక్రమంలో నాదర్ గుల్, బడంగ్ పేట, అల్మాస్ గూడ, గుర్రంగూడ, బాలాపూర్ గ్రామాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## తీగల అనిత హరినాథ్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన మహమ్మద్ ఇర్షాద్

**( మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం జనవరి 11:)** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలో మహేశ్వరం మండలంలోని గట్టుపల్లి గ్రామంలో. కెసిఆర్ రిసార్ట్ లో.. రంగారెడ్డి జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ తీగల అనిత హరినాథ్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది తీగల అనిత హరినాథ్ రెడ్డికి పుట్టినరోజు శు భాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ మైనార్టీ డిపార్ట్మెంట్ మహేశ్వరం మండల్ చైర్మన్ మహమ్మద్ ఇర్షాద్ తో పాటు మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల్ అధ్యక్షులు షేక్ హాజీ బాబా మహేశ్వరం మండల్ యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ నడికుడ రాకేష్ ముదిరాజ్ తదితరులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

# గ్రామ అభివృద్ధికి అందరూ కలిసి పనిచేయాలి





**( మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం జనవరి 11:)**రంగారెడ్డి జిల్లామహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల్ అగర్ మియాగూడ గ్రామ సర్పంచ్ బెల్లి స్వప్న శ్రీనివాస్ యాదవ్ రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్ అందెల శ్రీరాములు ని కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీరాములు నూతనంగా ఎన్నికైన సర్పంచ్ బెల్లి స్వప్న శ్రీనివాస్ ని మరియు వారి పాలకవర్గాన్ని ఘనంగా సన్మానించారు. అనంతరం శ్రీరాములు మాట్లాడుతూ అగర్ మియాగూడ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరచేందుకు సర్పంచ్, పాలకవర్గం, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గ్రామంలో మౌలిక వసతుల కల్పన, రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, పారిశుధ్యం, విద్యుత్, పచ్చదనం పెంపొందించడం వంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు..కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు ప్రతి అర్హుడికి చేరేలా కృషి చేయాలని, ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రామ అభివృద్ధి జరగాలని ఆకాంక్షించారు. అగర్ మియాగూడ గ్రామ అభివృద్ధికి తన పూర్తి సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు, గ్రామ శాఖ బిజెపి నాయకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# విజేతగా నిలిచిన పెద్దపులి నాగారం కుండే పవన్



**( మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం జనవరి 11:)**రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రం లోని పెద్దపులి నాగారం గ్రామానికి చెందిన కుండే పవన్ హైదరాబాద్‌లోని ఎల్‌బీ స్టేడియంలో నిర్వహించిన రాజీవ్ గాంధీ ఆల్ ఇండియా అండర్-19 క్రికెట్ టోర్నీలో హైదరాబాద్ జట్టు చాంపియన్‌గా నిలిచింది.ఈ టోర్నీలో 4 అంతర్జాతీయ జట్లు,8 రాష్ట్ర జట్లు పాల్గొనగా, హైదరాబాద్ జట్టు తరఫున ఆల్‌రౌండర్ ప్రదర్శనతో కుండే పవన్ (వయస్సు: 19) ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.కుండే చంద్రయ్య కుమారుడైన పవన్ ఫైనల్ మ్యాచ్‌లో 2 ఓవర్లు బౌలింగ్ చేసి 9 పరుగులు మాత్రమే ఇచ్చి 1 వికెట్ పడగొట్టి 4.50 ఎకానమీతో జట్టు విజయంలో కీలక పాత్ర పోషించారు.ప్రస్తుతం పవన్ ఇంట్రెస్ట్ ఔనవళ్లు,విద్యా వికాస్ స్కూల్ వెనుకభాగంలో ఉన్న తవక్కల్ క్రికెట్ అకాడమీలో శిక్షణ పొందుతున్నారని,ప్రతిభావంతులైన యువకులు ఈ అకాడమీలో చేరి తమ నైపుణ్యాలను మెరుగుపర్చుకోవచ్చని కోచ్‌లు తెలిపారు.



### గట్టుపల్లి కేసీఆర్ రిసార్ట్ లో తీగల అనిత రెడ్డి ఘనంగా

# జన్మదిన వేడుకలు

**( మన సాక్షి గొంతుక ప్రతినిధి మహేశ్వరం జనవరి 11:)** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని గట్టుపల్లి గ్రామంలో.. కెసిఆర్ రిసార్ట్ లో రంగారెడ్డి జిల్లా పరిషత్ చైర్మన్ తీగల అనిత హరినాథ్ రెడ్డి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో.. మహేశ్వరం మండల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరియు నూతనంగా ఎన్నుకోబడిన సర్పంచులు వార్డు నెంబర్లు అభిమానులు కార్యకర్తలు అనిత హరినాథ్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది

## తుమ్మలూరు రోడ్డు సమస్యపై మల్ రెడ్డి రంగారెడ్డికి వినతి పత్రం



**( మనసాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం జనవరి 11:)**మహేశ్వరం మండల కేంద్రం నుంచి తుమ్మలూరు గేట్ వరకు చేపట్టిన రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభమై మూడేళ్లు గడిచినా ఇప్పటికీ పూర్తి కాకపోవడంతో గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గ్రామ సర్పంచ్ తుమ్మటి అండాలు కృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సమస్యను పరిష్కరించాలనే ఉద్దేశంతో నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ తుమ్మటి అండాలు కృష్ణ తెలంగాణ రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (టీఆర్‌డీసీ) చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించారు.అసంపూర్ణంగా ఉన్న రోడ్డు పూర్తిగా గుంతలమయంగా మారడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర ఆటంకం ఏర్పడుతోందని,దుమ్ము కారణంగా ప్రయాణికులు,గ్రామస్తులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని చైర్మన్ దృష్టికి తీసుకువచ్చారు.ప్రజల భద్రత దృష్ట్యా తుమ్మలూరు రోడ్డు పనులను తక్షణమే పూర్తి చేయాలని కోరారు.గ్రామ ప్రజల సమస్యను సానుకూలంగా స్పందించిన చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి సంబంధిత అధికారులతో మాట్లాడి సంక్రాంతి పండగ అనంతరం పెండింగ్ రోడ్డు పనులను తిరిగి ప్రారంభించి పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.గ్రామ సర్పంచ్‌గా గెలిచిన రోజు నుంచే గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న తుమ్మటి అండాలు కృష్ణ, జటిలమైన తుమ్మలూరు రోడ్డు సమస్య పరిష్కారానికి ముందడుగు వేయడంతో గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్‌తో పాటు గ్రామ యువకులు పాల్గొన్నారు.

## తీగల అనిత హరినాథ్ రెడ్డికి

# జన్మదిన శుభాకాంక్షలు

### తెలియజేసిన సమత ప్రకాష్



**( మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం జనవరి 11:)** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని గట్టుపల్లి గ్రామంలో కేసీఆర్ రిసార్ట్ లో తీగల అనిత రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది . ఈ యొక్క కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు శాలువాతో సన్మానించి జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు.. సమత ప్రకాష్ మాట్లాడుతూ.. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆయురారోగ్యాలతో ఎల్లవేళలా సుఖసంతోషాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాటుగా తెలియజేస్తూ రానున్న జిహెచ్ఎంసి ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలు గెలిచే విధంగా నా వంతు ప్రయత్నం చేస్తానని తెలియజేయడం జరిగింది

# హిందువుల ఐక్యతను చాటిచెప్పే మహాసభను విజయవంతం చేయాలి



**( మన సాక్షి గొంతుక ప్రతినిధి మహేశ్వరం జనవరి 10:)** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ సర్కిల్ మీర్‌పేట్ డివిజన్‌లో భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఈ నెల 24న నిర్వహించనున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని సమితి నాయకులు పిలుపునిచ్చారు.ఇటీవల బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులకు నిరసనగా,అలాగే స్థానిక ప్రాంతాల్లో అక్రమంగా నివసిస్తున్న రోహింగ్యాల అంశంపై ప్రజల దృష్టిని ఆకర్షించేందుకు ఈ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా నిర్వహించిన సన్నాహక సమావేశానికి ముఖ్య అతిథులుగా భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షులు రాఘవ రెడ్డి,ప్రధాన కార్యదర్శి రావినూతల శశిధర్,మహేశ్వరం నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జ్ అందెల శ్రీరాములు,ఉపాధ్యక్షులు ఆలే భాస్కర్ హాజరయ్యారు.సమావేశంలో రాఘవ రెడ్డి మాట్లాడుతూ,బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులు తీవ్రంగా ఖండించదగినవని,ఇవి కేవలం ఒక వర్గంపై మాత్రమే కాకుండా మానవ హక్కులపై జరుగుతున్న దాడులుగా ప్రపంచం మొత్తం స్పందించాల్సిన అవసరం ఉందని అన్నారు.అనంతరం అందెల శ్రీరాములు మాట్లాడుతూ, ఎక్కడైనా హిందువులపై దాడులు జరిగితే హిందూ సమాజం మొత్తం ఐక్యంగా స్పందించాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే మన ప్రాంతాల్లో అక్రమంగా నివసిస్తున్న రోహింగ్యాల వల్ల దేశ భద్రతకు, స్థానిక ప్రజల జీవన విధానానికి ముప్పు ఏర్పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ అంశంపై ప్రభుత్వాలు తక్షణ చర్యలు తీసుకోవాలని,ప్రజల గొంతుకను ఈ మహాసభ ద్వారా బలంగా వినిపించాల్సిన అవసరం ఉందని తెలిపారు.ఈ సభ రాజకీయాలకు అతీతంగా హిందూ సమాజ ఆత్మగౌరవానికి సంబంధించినదని,ప్రతి ఒక్కరు కుటుంబ సమేతంగా పాల్గొని సభను చారిత్రాత్మకంగా విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.సభ నిర్వహణ,ప్రచారం,జనసమీకరణపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు.హిందూ సంఘాలు,యువత,మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొనేలా ప్రణాళికలు రూపొందించాలని నాయకులు సూచించారు.ఈ కార్యక్రమంలో ఉత్సవ సమితి నాయకులు సంజయ్ గణాతే,కీసర గోవర్ధన్ రెడ్డి,కోడూరు సోమేశ్వర్,చిల్లంపల్లి రాజశేఖర్,బీజేపీ అధ్యక్షులు ముఖేష్ ముదిరాజ్,బిక్షపతి చారి,పెండ్యాల నరసింహ,మాజీ కార్పొరేటర్లు,వివిధ క్షేత్రాలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

# హిందూధర్మ పరిరక్షణే ఆర్. ఎస్. ఎస్ ధ్యేయం



**మన సాక్షి రాయికల్ ప్రతినిది/ రమాపతి రావు** హిందూ సమాజం చాలా గొప్పదని ప్రతి హిందువు తన బాధ్యత తెలుసుకోవాలని ఒక బీద కుటుంబం నుంచి వచ్చిన పరమపూజనీయ డాక్టర్ కేశవరావు బలిరాం పంత్ హెడ్గేవార్ 1925 లో విజయధశమి రోజున సంఘాన్ని స్థాపించి నేటికి 100 సంవత్సరాలు పూర్తయ్యాయని రాయికల్ లో ఆర్. ఎస్. ఎస్ ధర్మపురి ఖండ కార్యవాహ్ శ్రీకాంత్, ఇటిక్యాల లో రాయికల్ ఖండ కార్యవాహ్ వేల్పుల స్వామి యాదవ్ లు అన్నారు. రాయికల్, ఇటిక్యాల లో ఆర్. ఎస్. ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాతి ఉత్సవం, వివేకానంద జయంతి లలో వారు పాల్గొని మాట్లాడుతూ ఆర్. ఎస్. ఎస్ నిత్యశాఖ మాధ్యమంగా వ్యక్తి నిర్మాణే ధ్యేయంగా పని చేస్తుందని, శతజయంతి ఉత్సవాల సందర్భంగా హిందూ సమాజంలో పంచపరివర్తన్ ద్వారా సనాతన ధర్మాన్ని, దేశాన్ని, ప్రకృతిని పరిరక్షించుకోవచ్చని అన్నారు. సంఘం ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తుందని, స్వతంత్ర పోరాటంలో ఆర్.ఎస్.ఎస్ కూడా పాల్గొన్నదని, జగద్గురు ఆదిశంకరాచార్యులను, భగవద్ రామానుజులను హిందువులందరూ కూడా ఆదర్శంగా తీసుకోవాలని తెలియజేశారు. సంక్రాంతి పండుగ దక్షిణాయన పుణ్యం కాలం నుండి ఉత్తరాయన పుణ్య కాలం మొదలవుతుందని, సంక్రాతి ని రైతులందరూ కూడా సంతోషంగా జరుపుకునే పండుగలలో సంక్రాంతి ఒకటని పండుగ విశిష్టతను, స్వామి వివేకానంద యువతకు ఇచ్చిన సందేశాల గురించి కూడా తెలియజేశారు. హిందువులంతా సంఘటితం కావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో రాయికల్ 110 మంది, ఇటిక్యాలలో 14 మంది స్వయంసేవకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ధనుర్మాసం

## సందర్భంగా కుడారై మహోత్సవం





**మన సాక్షి రాయికల్ ప్రతినిది/ రమాపతి రావు**రాయికల్ మండలంలో ఇటిక్యాల గ్రామంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ధనుర్మాసం సందర్భంగా ఆదివారంరోజు కుడారై మహోత్సవం పండితులు రామకృష్ణ మాచార్యులు, వెంకటరమణాచార్యులు వెంకటకృష్ణచార్యులు ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా కనుల పండుగగా నిర్వహించారు కొత్త పాత్రలలో పాయసమును ఉంచి స్వామివారికి నైవేద్యమును సమర్పించారు.. అనంతరం భక్తులందరికీ పాయసం పాత్రలు అందజేశారు ఈ కార్యక్రమానికి వివిధ గ్రామాల నుండి భక్తుల హాజరైనారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నీరటి శ్రీనివాస్, ఉప సర్పంచ్ నాగిరెడ్డి సాయి కృష్ణ, ఆలయ కమిటీ సభ్యులు బోడుగం మల్లారెడ్డి, రఘునాథ ఆచార్యులు, సురకంటి నాగిరెడ్డి, కనపర్తి శ్రీనివాస్, ఉట్నూరి గంగాధర్, నాయకులు సాయ గౌడ్, గంగారెడ్డి, సామల వేణు, కొల్లూరు వేణు, అనుపురం లింబాద్రిగౌడ్, నారాయణరెడ్డి, రాజారెడ్డి, యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



### రాయికల్ మండల ఆర్ఎంపీ పీఎంపీ

# క్యాలండర్ ఆవిష్కరణ

**మన సాక్షి రాయికల్ ప్రతినిది/ రమాపతి రావు** జగిత్యాల జిల్లా రాయికల్ మండల ఆర్ఎంపీ పీఎంపీ లుఎమ్మెల్యే సంజయ్ కుమార్ నివాసం లో మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన అధ్యక్షులు చెలిమేల మల్లేశం అనంతరం ఆర్ఎంపీ పీఎంపీ నూతన సంవత్సర క్యాలండర్ ను ఎమ్మెల్యే సంజయ్ కుమార్ చేతుల మీదగా విడుదల చేశారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చెలిమేల మల్లేశం ప్రధాన కార్యదర్శి రొట్టె శ్రీధర్ కోశాధికారి మహ్మద్ సమీర్ ఉపాధ్యక్షులు వేముల రాము సంయుక్త కార్యదర్శి ధనకంటి ప్రవీణ్ గౌరవ సలహాదారులు పిప్పోజి మహేందర్ బాబు మోర వెంకటేశ్వర్లు జిల్లా ఉపాధ్యక్షులు సల్లూరి తిరుపతి కార్యవర్గ సభ్యులు పారిపెల్లి మహేష్, బోగ రాము, బైరి సుకేష్,మోర శంకర్,రోండ్ల రాజేశం కాయితి సంజీవ్, నామ్ శ్రీనివాస్, అజయ్,జంగిలి నరేష్, తదితరులు పాల్గొన్నారు



### వడ్డేలింగాపూర్ వడ్డెర కాలనీలో వడ్డె ఓబన్న 219వ

# జయంతి వేడుకలు

**మన సాక్షి రాయికల్ ప్రతినిధి/ రమాపతి రావు** జగిత్యాల జిల్లా రాయికల్ మండలం వడ్డేలింగాపూర్ వడ్డెర కాలనీలో వడ్డె ఓబన్న 219వ జయంతిని ఆదివారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.రేనాటి ప్రాంతంలో పోరాడిన తొలి స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న 219 వ జయంతిబ్రిటిష్ వారిని గడగడలాడిశీచిన రేనాటి వీరుడు రేనాటి ప్రాంతంలో పోరాడిన తొలి స్వాతంత్ర్య సమరయోధుడు సుమారు 39 ఏళ్ల వయసులో 1846-47 మధ్య జరిగిన పోరాటంలో వీరోచితంగా పోరాడుతూ అమరులయ్యారు వడ్డెర ఐకాన్ వడ్డే ఓబన్న 219 వ జయంతి శుభాకాంక్షలుఈ కార్యక్రమంలో  తెలంగాణ వడ్డెర యువజన సంఘం జగిత్యాల జిల్లా కోశాధికారి  పల్లపు రాజేష్ ,మండల యూత్ ఉపాధ్యక్షులు పల్లపు రజినీకాంత్,గ్రామ పెద్దమనుషులు అలకుంట మల్లేశం ,సుర సాయిలు , రాజనర్సయ్య,పాపయ్య, రాజారెడ్డి, నర్సయ్య బొంతాల రాజం,కొమురయ్య,కిట్టిరెడ్డి, గంగారెడ్డి, నర్సారెడ్డి, దేవరాజం, మల్లేశం, చిన్న నర్సయ్య ఎర్రయ మరియు 1వ వార్డ్ మెంబర్ దండుగుల నర్సయ్య, 2వ వార్డ్ మెంబర్ పల్లపు లక్ష్మి గంగనర్సయ్య . ఉపసర్పంచ్ భూక్యా శంకర్ యూత్ సభ్యులు వంశీ,రాము, సతీష్, మధు,కళ్యాణ్, ప్రశాంత్, ప్రమోద్, అనిల్  ప్రవీణ్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు



### నందుపల్లి కాంగ్రెస్ పార్టీ తరపున అనిత హరినాథ్

# రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు

**( మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం జనవరి 11:)** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని గట్టుపల్లి గ్రామంలో కేసీఆర్ రిసార్ట్ లో తీగల అనిత హరినాథ్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో నందు పల్లి గ్రామస్తులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ అజస్, ఇందిరమ్మ కమిటీ అధ్యక్షులు షరీఫ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు హబీబ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చంద్రయ్య, సాయి శంకర్ తదితరులు యొక్క జన్మదిన వేడుకలలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది

### ఘనంగా షైన్ హై స్కూల్ లో

# సంక్రాంతి సంబరాలు...



**మన సాక్షి గొంతుక న్యూస్//ప్రతినిధి మంద అశోక్**బోనకల్ మండల కేంద్రం స్థానిక షైన్ హై స్కూల్ లో శనివారం సంక్రాంతి సంబరాలు చాలా ఘనంగా జరిగాయి. విద్యార్థులకు హరిదాసు, గోదాదేవి, రైతు, వేశాదారణాలతో పాటు సాంప్రదాయ దుస్తులతో అందరిని అలరించారు. చిన్నారులకు భోగి పండ్లు పోసి ఆశీర్వదించారు.భోగిమంటల తో పాటు,సంక్రాంతి పండుగను సూచించేలా వరి నాట్లు వేయడం,వరి కోత,వరి పంట నూర్పడం,వడ్లు దంచడం వంటి పనులను చిన్నారులు కళ్ళకు కట్టినట్లు చూపించారు.తదుపరి విద్యార్థులకు ముగ్గుల పోటీ నిర్వహించారు.ఈ కార్యక్రమం లో కరెస్పాండంట్ అన్వర్ పాషా,డైరెక్టర్ లాల్ మహమ్మద్,ప్రిన్సిపాల్ శ్వేత, అడ్మినిస్ట్రేషన్ నాగేశ్వరావు, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# క్రీడలతోనే మానసిక ఉల్లాసం వినోద్ రాథోడ్





**( మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం జనవరి 11:)** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని పడమటితండా గ్రామ సర్పంచ్ వినోద్ రాథోడ్ మాట్లాడుతూ.. గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించడం జరిగిందని క్రీడలతోనే మానసిక ఉల్లాసం, సంపూర్ణ ఆరోగ్యం ఉంటుందని క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన అనంతరం గ్రామాలలో యువత క్రీడల పట్ల ఆసక్తి చూపటం శుభ పరిణామం అని అన్నారు క్రీడలలో గెలుపోటములను సమానంగా స్వీకరించాలని యువ క్రీడాకారుల ప్రతిభను వెలికి తీసేందుకు ఇలాంటి ఆటల పోటీలో ఎంతో దోహదపడతాయని అన్నారు క్రీడాకారులకు తన ప్రోత్సాహం ఎల్లప్పుడూ ఉంటుందని తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమంలో... కే లక్ష్మణ్, పి భాస్కర్, కే మోహన్, వి శ్రీను, కే బాబులల్, అంబరు కే బాబు మాట్లాడుతూ మొదటి బహుమతిగా రెండో బహుమతిగా గెలుపొందిన వ్యక్తులకు గుర్తుండిపోయేలాగా బహుమతులు అందజేస్తామని తెలియజేయడం జరిగింది

### పేకాట, కోడిపందాలు వంటి అసాంఘిక కార్యకలాపాలకు

# పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు జిల్లా ఎస్పీ



**మెదక్ జిల్లా ప్రతినిధి మనసాక్షి జనవరి11** మెదక్ జిల్లా పరిధిలో పేకాట, కోడిపందాలు వంటి అసాంఘిక కార్యకలాపాలను పూర్తిగా నియంత్రించేందుకు పోలీస్ శాఖ కఠిన చర్యలు చేపడుతున్నట్లు జిల్లా ఎస్పీ శ్రీ డి. వి. శ్రీనివాస రావు  ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ తరహా అక్రమ కార్యకలాపాలు  శాంతిభద్రతలకు భంగం కలిగించడమే కాకుండా యువతను తప్పుదోవ పట్టించే ప్రమాదం ఉందని అన్నారు అసాంఘిక కార్యకలాపాల నిర్మూలనకు జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేయడం జరిగిందని, అన్ని పోలీస్ స్టేషన్‌ల పరిధిలో నిరంతర వాహన తనిఖీలు, రాత్రిపగలు గస్తీ ముమ్మరం చేసినట్లు తెలిపారు. పేకాట, కోడిపందాలు నిర్వహించే వారిపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి, కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఇప్పటికే సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు వెల్లడించారు.అలాగే ఇటువంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న వారి గురించి సమాచారం తెలిసిన వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌లో గానీ లేదా డయల్100 ద్వారా గానీ పోలీసులకు తెలియజేయాలని జిల్లా ఎస్పీ ప్రజలను కోరారు. ప్రజలు అందించే సమాచారం ఆధారంగా తక్షణమే చర్యలు చేపడతామని, సమాచారం ఇచ్చిన వారి పేర్లు, వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని ఆయన హామీ ఇచ్చారుశాంతి భద్రతల పరిరక్షణకు ప్రజల సహకారం ఎంతో కీలకమని, చట్ట విరుద్ధ కార్యకలాపాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ గారు సూచించారు.

### క్రీడలతోనే మానసిక ఉల్లాసం

# సంపూర్ణ ఆరోగ్యం



**మన సాక్షి గొంతుక న్యూస్ రాయికల్ ప్రతినిధి// రమాపతి రావు**
మకర సంక్రాంతి పండగ సంబరాల్లో భాగంగా రాయికల్ మండలంలోని రామాజీపేట గ్రామంలో యువత అందరూ కలిసి ఫ్రెండ్లీ క్రికెట్ టోర్నమెంట్ గ్రామ పరిధిలో నిర్వహించడానికి ముందుకు రాగా వారి క్రికెట్ టోర్నమెంట్ కొరకు ప్రతి జట్టు సభ్యునికి క్రికెట్ జెర్సీలను గ్రామంలోని క్రీడలు అంటే ఉత్సాహం ఉన్న యువజన నాయకులు నాలుగు టీంలకు గాను ఉపసర్పంచ్ ఇద్దం సుధీర్ రెడ్డి, దుగ్యాల లక్ష్మీపతి రావు, పెండెల నరేష్, బోయిని నరేందర్ లు ముందుకు రాగా క్రీడా సామాగ్రి కొరకు దీకొండ విష్ణువర్ధన్ రావు, గొల్లపల్లి మనోహర్, సుకుమార్ రెడ్డి, ద్యాగ నాగరాజు,ఎట్టం చిన్నయ్య , ఆకుల సత్యం, విజయ్,ఉంగరాల రాజేష్,గ్రామ కార్యదర్శి మహేష్ చేయుతనిచ్చారు.ఇట్టి క్రికెట్ టోర్నమెంట్ ను  గ్రామ సర్పంచ్ బెజ్జంకి మోహన్,ఉపసర్పంచ్ సుదీర్ రెడ్డి మాజీ ఉపసర్పంచ్ హరీష్ రావు గ్రామ యువజన నాయకులు, క్రీడాకారుల తో కలిసి ప్రారంభించారు ప్రారంభించిన అనంతరం గ్రామంలో యువత క్రీడల పట్ల ఆసక్తి చూపటం శుభ పరిణామం అని అన్నారు క్రీడలలో గెలుపోటములను సమానంగా స్వీకరించాలని యువ క్రీడాకారుల ప్రతిభను వెలికి తీసేందుకు ఇలాంటి ఆటల పోటీలో ఎంతో దోహదపడతాయని అన్నారు క్రీడాకారులకు తన ప్రోత్సాహం ఎల్లప్పుడూ ఉంటుందని తెలియజేశారు టోర్నమెంట్ బహుమతుల కొరకు పదివేల రూపాయలను అందించారు ఉపసర్పంచ్ సుదీర్ రెడ్డి మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా క్రీడలలో పాల్గొంటూ మానసిక ఉల్లాసంతో ఉండి కుటుంబాలతో సంతోషంగా గడాలని అన్నారు ఈ కార్యక్రమంలో  ఇట్టి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహణ బాధ్యతగల ద్యాగ నాగరాజు ,యాచమనేని శ్రీనివాసరావు సీనియర్ ఆటగాళ్లు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# పలిమెల పెద్ద ఏసుకు ఘన నివాళి

**మన సాక్షి గొంతుక న్యూస్//ప్రతినిధి మంద అశోక్** వైరా నియోజకవర్గం కొణిజర్ల మండలం లింగగూడెం గ్రామం ఎస్సీ కాలనీకి చెందిన పలిమెల పెద్ద యేసు ఈనెల 1వ తారీఖున అకాల మరణం చెందారు.వారి జ్ఞాపకార్థ కూడిక నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి మరియు ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు మంద అశోక్, ఖమ్మం మెట్రో హాస్పిటల్ డైరెక్టర్ పలిమెల రమేష్ లు పాల్గొని పలిమేల పెద్ద యేసు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మంద రవి, కంచర్ల నాగభూషణం,గుర్రాల గురవయ్య,మంద వినోద్, కుటుంబ సభ్యులు బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.





# బజరంగ్ సేన నూతన కార్యవర్గం ఎన్నిక



**మన సాక్షి/మల్యాల ప్రతినిధి, ఎన్, శ్రీనివాస్**మల్యాల మండలం ముత్యంపేట గ్రామంలో బజరంగ్ సేన యూత్ అసోసియేషన్ కార్యవర్గం ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులుగా బాలే భగవాన్, ఉపాధ్యక్షులుగా ఎండి సుల్తాన్, కోశాధికారిగా పొనగంటి విష్ణువర్ధన్ ప్రధాన కార్యదర్శిగా చింతలతాడెం గణేష్, సోషల్ మీడియా కన్వీనర్ గా జగిత్యాల అక్షయ్ కుమార్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్న యూత్ సభ్యులు. నూతనంగా ఎన్నికైన సభ్యులకు పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.



## రంగారెడ్డి జిల్లా సర్పంచుల సంఘం ప్రధాన కార్యదర్శిగా జెన్నపల్లి పద్మకృష్ణ

**( మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం జనవరి 11:)** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరం మండల కేంద్రంలోని మాణిక్యమ్మ కూడా గ్రామానికి చెందిన గ్రామ సర్పంచ్ జెన్నపల్లి పద్మకృష్ణ ని రంగారెడ్డి జిల్లా సర్పంచుల సంఘం ప్రధాన కార్యదర్శిగా జిల్లా సర్పంచుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందిమాణిక్యమ గూడా గ్రామ సర్పంచ్ పద్మకృష్ణ మాట్లాడుతూ... నాపై నమ్మకం ఉంచి ఈ యొక్క బాధ్యతను అప్పజెప్పినందుకుతెలంగాణ పంచాయతీ రాజ్ ఛాంబర్ రాష్ట్ర అధ్యక్షుడు చింపుల సత్యనారాయణ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాదేపల్లి సిద్ధార్థ సర్పంచుల సంఘం మందిపల్ వెంకట్ రాష్ట్ర సెక్రటరీ, మధుసూదన్ గుప్తా ఆధ్వర్యంలో. రంగారెడ్డి జిల్లా సర్పంచుల సంఘం నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది రంగారెడ్డి జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు లక్నాపురం శివశంకర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు కార్యనిర్వాక అధ్యక్షులు మాధవి రాంరెడ్డి, ప్రధాన కార్యదర్శులు ఈ రవి, జె పద్మకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు.. గొటికే గోపాల్ రెడ్డి, జక్క రవీందర్ రెడ్డి, బొప్పిడి గోపాల్, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి.. మూడవత్ శ్రీను రంగారెడ్డి జిల్లా సర్పంచులు అందరికీ పేరుపేరునా మాణిక్యమ్మ గూడ గ్రామ సర్పంచ్ జెన్నపల్లి పద్మకృష్ణ ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు

# జడ్పీ చైర్పర్సన్‌కు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు



**మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం జనవరి 11:)**రంగారెడ్డి జిల్లా జడ్పీ చైర్పర్సన్ తీగల అనిత హరినాథ్ రెడ్డి జన్మదిన వేడుకలు ఈ రోజు రంగారెడ్డి జిల్లా జడ్పీ చైర్పర్సన్ తీగల అనిత హరినాథ్ రెడ్డి జన్మదిన సందర్భంగా ఘనంగా శాలువాతో సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ నందిగామ నర్సింహా పాల్గొని,జడ్పీ చైర్పర్సన్‌కు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ప్రజాసేవలో ఆమె మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు

# గంజాయి విక్రయిస్తున్న రాపిడో డ్రైవర్ అరెస్ట్...

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ జనవరి 11 హైదరాబాద్ గుట్టు చప్పుడు కాకుండా గంజాయి విక్రయిస్తున్న రాపిడ్ డ్రైవర్ ను బంజారా హిల్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. బంజారాహిల్స్ పోలీసులు తెలిపిన సమాచారం మేరకు బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 12 లో గంజాయి విక్రయిస్తున్నట్లు తమకు సమాచారం అందిందని అక్కడికి చేరుకున్న తమ బృందం సోదాలు నిర్వహించగా బంజారా హిల్స్ రోడ్ నెంబర్ 10 లో ఇబ్రహీం నగర్ లో నివాసం ఉండే రాపిడో డ్రైవర్ మొహమ్మద్ జునైద్ గుట్టు చప్పుడు కాకుండా గంజాయి విక్రయిస్తున్నట్లు గుర్తించినట్లు అతని వద్ద నుండి 137 గ్రాముల డ్రై గంజాయి హోండా షైన్ ద్విచక్ర వాహనం ఒప్పో మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. మహమ్మద్ జునైద్ ను అరెస్ట్ చేసి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# చేగుంట మార్కెట్ కమిటీ డైరెక్టర్ స్టాలిన్ నర్సింలుకి సన్మానం



**చేగుంట మన సాక్షి గొంతుక ప్రతినిధి స్టాలిన్ నర్సింలు జనవరి 11** మెదక్ జిల్లా చేగుంట మండలం చేగుంట పట్టణానికి చెందిన స్టాలిన్ నర్సింలు మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా ఎన్నికైనందుకు చేగుంట బోనాల ఆటో యూనియన్ సభ్యులు శాలువాతో సన్మానించడం జరిగింది . వారు మాట్లాడుతూ మా స్టాలిన్ నరసింహులు కి చేగుంట మార్కెట్ కమిటీ డైరెక్టర్ పోస్ట్ ఇచ్చినందుకు కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలకు మన దుబ్బాక ఇన్చార్జి శ్రీనివాస్ రెడ్డికి ధన్యవాదాలు మరి మాలో ఒకడిలా ఉంటాడు మా స్టాలిన్,ఇంక మంచి మంచి పోస్టులు రావాలి ప్రజలకు సేవ చేయాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో మేకల రవి కట్ట శ్రీనివాస్ గౌడ్ రాజు శ్రీకాంత్ సురేష్ పాల్గొనడం జరిగింది



# వివిధ పార్టీల నుండి బీఆర్ఎస్ లోకి భారీగా చేరికలు..

**మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ జనవరి 11** హైదరాబాద్ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో సబిత ఇంద్రారెడ్డి ఆధ్వర్యంలో వివిధ పార్టీల నుండి బిఆర్ఎస్ పార్టీ లో ఆదివారం భారీగా పలువురు నాయకులు చేరారు. వారికి కేటీఆర్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ ప్రజలు కేసీఆర్ పాలనను కోరుకుంటున్నారని రాష్ట్రవ్యాప్తంగా ప్రజల్లో మార్పు వచ్చిందని మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలని మెజార్టీ ప్రజలు మద్దతిస్తున్నారని ఆయన అన్నారు. ఈ నూతన చేరికలతో పార్టీకి మరింత బలం చేకూరిందని ఆయన అన్నారు. మాజీ మంత్రి సబితా ఇంద్ర రెడ్డి మాట్లాడుతూ రానున్న రోజుల్లో పార్టీ మరింత బలోపేతం దిశగా అడుగులు వేస్తామని మళ్లీ బి ఆర్ ఎస్ పార్టీ అధికారంలోకి రావడం కేసిఆర్ ముఖ్యమంత్రి కావడం ఖాయమని ఆమె ధీమా వ్యక్తం చేశారు. ఆమె ఆధ్వర్యంలో వివిధ ప్రాంతాలకు చెందిన పలు పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# వీధిలైట్లు వితరణ చేసిన భాగం ఫౌండేషన్

**మన సాక్షి గొంతుక న్యూస్//ప్రతినిధి మంద అశోక్**బోనకల్ మండలం గోవిందపురం(ఏ) గ్రామానికి చెందిన భాగం సేవా ఫౌండేషన్ నిర్వాహకులు,ఎన్ఆర్ఐ భాగం రాకేష్ తమ సేవా కార్యక్రమాలలో భాగంగా 12 వేల రూపాయల విలువ చేసే వీధిలైట్లను ఆదివారం రాయన్నపేట గ్రామ పంచాయతీ సర్పంచ్ కర్నాటి రామకోటేశ్వరరావు కి వితరణగా అందజేశారు. ఇటీవల15 వేల రూపాయల విలువ చేసే వీధిలైట్లను గోవిందాపురం గ్రామ దేవాలయాలలో అమర్చేందుకు వితరణగా ఇచ్చారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామ నూతన సర్పంచ్,పాలకవర్గ సభ్యులకు అభినందనలు తెలిపారు. గ్రామాలలో యువత పలువురికి ఆదర్శంగా ఉంటూ గ్రామ అభివృద్ధిలో తమ వంతు పాత్ర పోషించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు,మాజీ సర్పంచ్ ప్రేమ్ కుమార్,చావా నాగేశ్వరరావు, ఫౌండేషన్ సభ్యులు భాగం రాధాకృష్ణ,కావూరి వెంకటరావు,పూర్ణచంద్,మాజీ సర్పంచ్ భాగం శ్రీనివాసరావు, గోవిందాపురం ఏ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భాగం పాపారావు, ఇసరం గోపి తదితరులు పాల్గొన్నారు.



జుక్కల్ నియోజకవర్గం పెద్ద కొడప్గల్ మండలం పోచారం తాండలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది.ఈ టోర్నమెంట్లో ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా పెద్ద కొడప్గల్ ఎస్సై అరుణ్ కుమార్ గారు రావడం జరిగింది.ఆయన మాట్లాడుతూ యువతకు ఎంతో ఉత్సాహాన్ని మరియు ఆనందాన్ని అలాగే క్రమశిక్షణ గురించి అలాగే మద్యపానం గురించి హెల్మెట్ గురించి అన్ని విషయాల పైన మాట్లాడి క్రికెట్ పైన అవగాహన కల్పించి తను కూడా కొంతసేపు క్రికెట్ ఆడి యువతతో అందరి మనసుని ఆనందింప చేయడం జరిగింది..కావున మా పోచారం తాండ తరపున నుండి మీకు ధన్యవాదాలు మా యువత తరపున నుండి మరియు మా గ్రామ పెద్దల తరపున అందరి పాల్గొన్నారు



జుక్కల్ నియోజకవర్గం పెద్ద కొడప్గల్ మండలంలోని ఈరోజు ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు గారి ఆదేశా మేరకు ప్రతి తాండలలో గ్రౌండ్ వర్క్ గురించి పర్యటన పవార్ రాంసింగ్ చేపట్టారు..ఈ పర్యటన భాగంలోని ఈరోజు విట్టల్ వాడి తాండ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జాగూర్ గారిని కలిసి గ్రౌండ్ వర్క్ గురించి మాట్లాడి అదేవిధంగా మన ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు అభివృద్ధి చేసిన పనులు గురించి ప్రజల దగ్గర తీసుకొని వెళ్ళాలని సూచించడం జరిగింది.అలాగే విట్టల్వాడి విలేజ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు విజయ్ మరియు తాండ అధ్యక్షుడు రమేష్ రెడ్డి.అలాగే లింగంపల్లి సీనియర్ నాయకులు కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు పి రాజి. కూడా చర్చించడం జరిగింది.ప్రతి తాండలలో సర్పంచు మరియు గ్రామ సీనియర్ నాయకులతో గ్రౌండ్ వర్క్ ప్రతితాండలలో జరుగుతుంది.. అలాగే వాళ్ల మాటల్లో ఎంపిటిసి జడ్పిటిసి ప్రతీ స్థానం కాంగ్రెస్ పార్టీ గెలుపు దశగా కష్టపడుతున్నామని సీనియర్ నాయకులు అలాగే సర్పంచులు తెలపడం జరిగింది..



## సికింద్రాబాద్ ని ముక్కలు చేస్తే సహించేది లేదు
## తలసాని శ్రీనివాస్ యాదవ్...

**మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ జనవరి 11** హైదరాబాద్ సికింద్రాబాద్ కార్పొరేషన్ కోసం ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని బిఆర్ఎస్ ఎమ్మెల్యే మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. డిలిమిటేషన్ పేరుతో సికింద్రాబాద్ ని ముక్కలు చేస్తే సహించే ప్రసక్తి లేదని ఆయన అన్నారు. కార్పొరేషన్ తో పాటు జిల్లాను కూడా ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈనెల 17న నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలుపుతామని సికింద్రాబాద్ లో రైలు రోకో నగరవ్యాప్తంగా బంద్ నిర్వహిస్తామని. నిరవధిక దీక్షలు అవసరమైతే ఆమరణ నిరాహార దీక్ష కు కూడా సిద్ధమని ఆయన తెలిపారు. సికింద్రాబాద్ అస్తిత్వాన్ని దెబ్బకొట్టే కుట్ల జరుగుతుందని జిహెచ్ఎంసి డివిజన్లు పునర్విభజన తప్పుల తడకగా ఉందని ఈ విషయం మేయర్ కు కూడా తెలియకుండా డివిజన్లు విభజించారని తలసాని మండిపడ్డారు.

# పీడిత వర్గాల పోరాట యోధుడు వడ్డే వోభన్న జిల్లా కలెక్టర్






మెదక్ జిల్లా ప్రతినిధి మనసాక్షి జనవరి11 పీడిత వర్గాల పోరాట యోధుడు వోభన్న అని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కొనియాడారు.వొడ్డె వొబన్న జయంతిని కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు .వొడ్డె వొబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వోబన్న జయంతి సందర్భంగా వడ్డెర సంఘం నాయకులు దుపట్ల పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ పీడిత ప్రజలు ఆరాధ్య దైవం, ప్రజల సంక్షేమం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహానుభావుడు వొడ్డె వొబన్న అని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కొనియాడారు., వొడ్డె వొబన్న సామాజిక సమానత్వం, శ్రమ విలువలు, ఐక్యతకు ప్రతీకగా నిలిచారని తెలిపారు.సమాజంలోని పేద, బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని, యువత ఆయన ఆదర్శాలను అనుసరించి సమాజ అభివృద్ధికి పాటుపడాలని అన్నారు. చరిత్రను ఎంతో గొప్పదన్నారు అన్ని వర్గాల సంక్షేమ ప్రభుత్వ ధ్యేయంగా ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతుందని తెలిపారు. 1857లో జరిగిన సిపాయిల తిరుగుబాటునే ప్రథమ స్వాతంత్ర్య యుద్ధం అంటారని,కానీ అంతకుముందే 1846లో తెలుగునాట ఉయ్యాలవాడ నరసింహరెడ్డితో కలిసి బ్రిటిష్ వారి దౌర్జన్యాలకు వ్యతిరేకంగా తెలుగువారి ఆత్మగౌరవం నిలపడం కోసం వీరోచితంగా పోరాడారని కొనియాడారు. వడ్డే ఓబన్న చరిత్రను నేటి తరాలకు తెలియజేయాలనే ఉద్దేశంతో ఓబన్న జయంతినిఅధికారింగా నిర్వహించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.. బీసీ ముద్దుబిడ్డ, స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతి సందర్భంగా ఆ మహనీయుని వీరగాథను అందరు స్మరించుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా వడ్డెర సంఘం నాయకులు నూతన సంవత్సరం పురస్కరించుకొని బొకే లు, శాలువాలు లేకుండా విద్యార్థులకు ఉపయోగ పడే దుప్పట్లు పంపిణి చేశారు. ఈ సందర్భంగా వడ్డెర సంఘం నాయకులను కలెక్టర్ అభినందించారు. మంచి పని కి తోడ్పాటునిచ్చారని, వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఓబన్న విగ్రహానికి స్థలం కేటాయించాలని వడ్డెర సంఘం నాయకులు కలెక్టర్ ను కోరగా సానుకూలంగా స్పందించి స్థలం కేటాయించాలని అక్కడే ఉన్న అడిషనల్ కలెక్టర్ నగేష్ ను ఆదేశించారూ. బ్రిటిషోళ్ల పై వడ్డే ఓబన్న చేసిన పోరాటం వీరోచితమని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కొనియాడారు. ఆదివారం కలెక్టరేట్ కార్యాలయంలో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శ్రీ వడ్డే ఓబన్న 219వ జయంతిని జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ,వడ్డెర సంఘం ల ఆధ్వర్యంలో కలిపి కలెక్టర్ వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓబన్న చరిత్రను ఎంతో గొప్పదన్నారు అన్ని వర్గాల సంక్షేమ ప్రభుత్వ ధ్యేయంగా ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతుందని తెలిపారు. 1857లో జరిగిన సిపాయిల తిరుగుబాటునే ప్రథమ స్వాతంత్ర్య యుద్ధం అంటారని,కానీ అంతకుముందే 1846లో తెలుగునాట ఉయ్యాలవాడ నరసింహరెడ్డితో కలిసి బ్రిటిష్ వారి దౌర్జన్యాలకు వ్యతిరేకంగా తెలుగువారి ఆత్మగౌరవం నిలపడం కోసం వీరోచితంగా పోరాడారని కొనియాడారు. వడ్డే ఓబన్న చరిత్రను నేటి తరాలకు తెలియజేయాలనే ఉద్దేశంతో ఓబన్న జయంతినిఅధికారింగా నిర్వహించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.. బీసీ ముద్దుబిడ్డ, స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతి సందర్భంగా ఆ మహనీయుని వీరగాథను అందరు స్మరించుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా వడ్డెర సంఘం నాయకులు నూతన సంవత్సరం పురస్కరించుకొని బొకే లు, శాలువాలు లేకుండా విద్యార్థులకు ఉపయోగ పడే దుప్పట్లు పంపిణి చేశారు. ఈ సందర్భంగా వడ్డెర సంఘం నాయకులను కలెక్టర్ అభినందించారు. మంచి పని కి తోడ్పాటునిచ్చారని, వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఓబన్న విగ్రహానికి స్థలం కేటాయించాలని వడ్డెర సంఘం నాయకులు కలెక్టర్ ను కోరగా సానుకూలంగా స్పందించి స్థలం కేటాయించాలని అక్కడే ఉన్న అడిషనల్ కలెక్టర్ నగేష్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ మెంచు నగేష్ గౌడ్. జిల్లా సహాయ బిసి సంక్షేమ శాఖ అధికారి వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షులు దుర్గ సాయిలు జిల్లా గౌరవ అధ్యక్షులు పెంటయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ అశోక్, ఉపాధ్యక్షులు ఎల్లయ్య నాయకులు, సంపంగి, వల్లెపు శ్రీను,బిక్షపతి, నర్సింలు, మధు, ఎల్లం, శ్రీశైలం, వెంకట్, సంతోష్, అశోక్ రమేష్ పాపయ్య, వెంకట్, మహేష్, రాజు సంబంధిత అధికారులు పలువురు ప్రజాప్రతినిధులు, వొడ్డె సంఘ నాయకులు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.



## సంక్రాంతి సకల కలల క్రాంతి పురస్కార ముగింపు
## కార్యక్రమంలో రాజనాల శ్రీహరి

మన సాక్షి/వరంగల్/ప్రతినిధి(సంగీ నాగేందర్):వరంగల్ తూర్పు నియోజకవర్గం లో పోతన నగర్ ఆడిటోరియం తెలంగాణ భాషా సంస్కృతికి శాఖ సౌజన్యంలో జబీ కల్చర్ ఆర్ట్స్ సొసైటీ నిర్వాకులు జడల శివ హరిత ఆధ్వర్యంలో వరంగల్ సంక్రాంతి సకల కలల క్రాంతి పురస్కారం 2026 ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి జ్యోతి ప్రజ్వల చేసి అనంతరం విజేత కళాకారులకు బహుమతులు అందజేశారు అనంతరం రాజనాల శ్రీవారి మాట్లాడుతూ...జడల శివ హరిత దంపతులను గత 30 సంవత్సరాల గా జె బి ఆర్ట్స్ సొసైటీ ద్వారా ఎన్నో సాంస్కృతిక కార్యక్రమాలు కళాకారులను వెలిగి తీశారని రాజనాల కొని ఆడారు.ఈ కార్యక్రమంలో మర్రి పెళ్లి రవి ఆడెపు రవీందర్ చిప్ప వెంకటేశ్వర్లు సింగర్ రాము శ్రీనివాసు హరినాథ్ హరిప్రియ తో పాటు వందల కళాకారులు పాల్గొన్నారు.




## జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలను
## ప్రారంభించిన రాజనాల శ్రీహరి

మన సాక్షి/వరంగల్/ప్రతినిధి(సంగీ నాగేందర్):వరంగల్ తూర్పు నియోజకవర్గంలో రంగశాయిపేటలో ప్రభుత్వ జూనియర్ కాలేజ్ నందు స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లా వాలీబాల్ జిల్లా స్థాయి పోటీలను 2026 ప్రారంభించిన గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీవారు టాస్ ఏసి పోటీలను ప్రారంభించి క్రీడాకారులతో కరచారం చేసి క్రీడాకారులకు బెస్ట్ ఆఫ్ లక్ చెప్పి నిర్వాహకులను అభినందించిన రాజనాల శ్రీహరి ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి పోలేపాక ప్రసాద్ పోటీల నిర్వహకులు సి తరుణ్,పి సందీప్ డి కిషోర్,ఆర్కె దిలీప్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.





## ముష్టికుంట మసీదు
## శాంతికి కేంద్రంగా నిలవాలి

### గురువులు హాజరత్ మౌలానా రిజ్వా నుద్దిన్ సాహెబ్

మన సాక్షి గొంతుక న్యూస్//ప్రతినిధి మంద అశోక్బోనకల్ మండలం ముష్టికుంట మసీదు అందరికీ ఆశ్రయం కల్పించే శాంతి కేంద్రంగా, ఐక్యమత్యానికి వేదిక అవ్వాలన్నారు మహారాష్ట్రకు చెందిన గురువులు హాజరత్ మౌలానా రిజ్వా నుద్దిన్ సాహెబ్.ఆదివారం ఖమ్మం జిల్లా బోనకల్ మండలం ముష్టికుంట గ్రామంలో తెలంగాణ ఐక్య సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన మసీదును ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ధార్మిక సభలో ఆయన పాల్గొని మాట్లాడారు.ముష్టికుంట గ్రామంలో నూతనంగా నిర్మించిన మసీదు కేవలం ఇటుకలు,రాళ్ళతో నిర్మించిన నిర్మాణం కాదు,ఇది మన హృదయాలను దేవునికి దగ్గర చేసి,మనలో శాంతిని నింపే పవిత్ర స్థలం అని చెప్పారు.ఈ మసీదు నుండి వెలువడే వెలుగు,చీకటిని తొలగించి, సత్యం వైపు నడిపించాలి అని ఇక్కడ అందరూ దేవుని ముందు సమానమే అని వివరించారు.ఈ వేదిక ద్వారా మనందరం మరింత దైవభక్తితో,ఐక్యతతో జీవించాలని సూచించారు. మహమ్మద్ ప్రవక్త బోధనలు, సమాజ పోకడలపై అవగాహన పెంచుకొని అందుకని అనుకూలంగా నడుచుకోవాలని తదితర అంశాల్ని ఆయన వివరించారు.అనంతరం ఆంధ్ర ప్రదేశ్ కు చెందిన గురువులు తెలుగు ప్రసంగికులు హజరత్ మౌలానా అబ్దుల్ ముస్తాన్ సాహెబ్,ముస్లిం ఐక్య సంఘం రాష్ట్ర అధ్యక్షులు మౌలానా షేక్ ముజాహిద్,ముస్లిం ఐక్య సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ హుస్సేన్ సాహెబ్ తదితరులు ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో ముస్లిం ఐక్య సంఘం ప్రధాన కార్యదర్శి షేక్ గౌసుద్దీన్,సెంట్రల్ కమిటీ సభ్యులు షేక్ జానీ మియా మజీద్ కమిటీ సభ్యులు షరీఫ్,మండల కమిటీ సభ్యులు షాజహాన్,రఫీ, డాక్టర్ హసన్,ముస్తఫా,లాల్ మహమ్మద్,ముస్లిం ఐక్య సంఘం బోనకల్లు మండల అధ్యక్షులు షేక్ మహబూబ్ పాషా తదితరులు పాల్గొన్నారు.



## మున్సిపాలిటీ సఫయ్ కార్మికులకు కుక్కర్లను
## అందజేసిన గుర్రాల శ్రీనివాస్ రెడ్డి

మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్మధిర పట్టణం లోని మున్సిపాలిటీ కార్మికులకు మకర సంక్రాతి సందర్భంగా రెడ్డి గార్డెన్స్ అధిపతి గుర్రాల శ్రీనివాస్ రెడ్డి 150 కుక్కర్లను సొంతం ఖర్చుతో కొనుగోలు చేసి మున్సిపాలిటీ సాఫయ్ కార్మికులకు అందచేశారు. సంక్రాతి పండగ ప్రతి ఇంట ఆనందంగా గడపాలని కోరుకున్నారు. అందరికి సంక్రాతి శుభాకాంక్షలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కమిషనర్ సంపత్ కుమార్,కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మిరియాల వెంకటరమణ గుప్తా,మాజీ కౌన్సిలర్ కోన ధని కుమార్,అంజిరెడ్డి,రంగా శ్రీనివాసరావు,తన్నీరు రామకృష్ణ,కరివేద సుధాకర్, సిద్ధంశెట్టి సందీప్ మొదలగు వారు పాల్గొన్నారు.




## పద్యకవి వెంకట్ కు భరత శర్మ
## శతావధాన తిలక సన్మానం

మన సాక్షి గొంతుక, కొమురవెల్లి: సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండలం అయినాపూర్ గ్రామానికి చెందిన సంస్కృతభాషా ప్రచార సమితి మెదక్, వరంగల్, కరీంనగర్ ఉమ్మడి జిల్లాల వ్యవస్థాపక అధ్యక్షులు పద్యకవి వ్యాఖ్యాత డాక్టర్ బి వెంకట్ శతావధానం తిలక బ్రహ్మశ్రీ ఉప్పలధడియం భరతశర్మ శతావధానం ప్రాశ్నిక సన్మానాన్ని హైదరాబాదులోని తెలంగాణ సారస్వత పరిషత్ లో అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వెంకట్ మాట్లాడుతూ నేటి యువత సాంస్కృతి సంస్కృత భాషాల పట్ల నిష్ణులై ఉండాలని అమ్మలాంటి తెలుగు భాషను కాపాడుకోవాలని తన కవిత పద్యాల ద్వారా ఆలపించానని తెలిపారు. ఈ కార్యక్రమంలో త్రిభాషా సహస్రావధాని, ప్రణవపీఠం వ్యవస్థాపక అధ్యక్షులు వద్దిపర్తి పద్మాకర్, శతావధానులు రామశర్మ, ఆముదాల మురళి, దర్శనమ్ పత్రిక ప్రధాన సంపాదకులు మరుమాముల దత్తాత్రేయ శర్మ, వెంకటరమణ శర్మ ,మహామహోపాధ్యాయ ఆచార్య రఘునాథశర్మ, తెలంగాణ పూర్వసలహాదారులు రమణాచారి చేతుల మీదుగా ఈ పురస్కారం అందుకోవడం జరిగిందని తెలిపారు




## ఓసీ జేపసి బహిరంగ సభకు తరలిన జనగామ ఆర్యవైశ్యులు

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:ఓసీ జేపసి ఆధ్వర్యంలో స్థానిక హనుమకొండలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో జరిగిన బహిరంగ సభ కార్యక్రమంకు జనగామ జిల్లా నుండి అత్యధిక సంఖ్యలో పాల్గొని ఈ సభను విజయవంతం చేశారని ఆర్యవైశ్య మహాసభ జనగామ జిల్లా అధ్యక్షుడు మరియు ఓసీ జేపీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ గంగిశెట్టి ప్రమోద్ కుమార్ అన్నారు.జిల్లా నలుమూలల నుండి 12 మండలాల నుండి హాజరైన జరిగింది వారందరికీ పేరుపేరునా ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గను నరసింహులు,రీజన్ చైర్మన్ పడకంటి రవీందర్,పజ్జూరి జయహరి,అరుగుల శ్రీనివాస్, జైన రమేష్,మార్వాడి సంఘం నాయకులు కృష్ణ జీవన్ బజాజ్ తదితరులు పాల్గొన్నారు.




## శ్రీ శ్లోక స్కూల్ లో నిర్వహించిన సంక్రాతి ఉత్సవాల కార్యక్రమం

పాల్గొన్న ఏ కె ఫౌండేషన్ చైర్మన్, హైకోర్టు న్యాయవాది కట్టెబోయిన అనిల్ కుమార్

మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధినాగార్జునసాగర్ నియోజకవర్గం అనుముల మండలం హాలియా కేంద్రం లోని శ్రీ శ్లోక స్కూల్ యాజమాన్యం, చైర్మన్ కుకడాల ఆంజనేయులు ఆహ్వానమేరకు, పాఠశాల లో నిర్వహించిన సంక్రాంతి పండుగ ఉత్సవాలకి ముఖ్య అతిధిగా పాల్గొన్న ఏ కె ఫౌండేషన్ చైర్మన్, హైకోర్టు న్యాయవాది కట్టెబోయిన అనిల్ కుమార్ ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం విద్యార్థుల తల్లితండ్రుల కి నిర్వహించిన ముగ్గుల పోటీలలో గెలుపొందిన విజేతలకు నగదు బహుమతులను అనిల్ కుమార్ మరియు హాలియా యస్ ఐ సాయి ప్రశాంత్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి, భోగి మంట వెలిగించి విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# 35 ఏళ్ల తర్వాత కలుసుకున్న పదవ తరగతి పూర్వ విద్యార్థులు





మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి):రేగోడు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఘనంగా జరిగింది. పాఠశాలలో సరస్వతి విగ్రహానికి జ్యోతి ప్రజ్వాలన చేసి పూలమాలలు వేసి, కొబ్బరికాయలు కొట్టి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆత్మీయ సమ్మేళనం 35 సంవత్సరాల నాటి మధుర స్మృతులు అలనాటి జ్ఞాపకాల కోసం మళ్లీ ఒకరోజు ఇలాంటి కార్యక్రమాలు మునుముందు ఇలాగే జరుపుకోవాలని 1990--91 సంవత్సరంలో చదువుకున్న పూర్వ విద్యార్థులు ప్రతి ఒక్కరు వారి వారి వృత్తులను వారి పిల్లలు కుటుంబ సభ్యుల విషయాలను గుర్తు చేసుకుని ప్రతి ఒక్కరు మాట్లాడారు. ప్రతి ఒక్కరికి బ్యాడ్జ్, మెమొంటో, పేన్ను, కీచైను, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గురువులు, విద్యార్థినులు, విద్యార్థులు కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు. ఈ కార్యక్రమంలో రాందేవ్, మునిగాల వెంకటేశం, గువ్వల వెంకటేశం, వెన్నెల జనార్ధన్, వడ్ల సత్యనారాయణ, వడ్ల వీరేశం, గువ్వల రమేష్, గౌరైకల్ వీరన్న, దోచుపల్లి నర్సింలు, వడ్ల రాజయ్య, మంగళ్ రమేష్, సర్‌ఆఫ్ నర్సింలు, నక్కపల్లి రాధాకృష్ణ, పూర్వ విద్యార్థులు 60 మంది పాల్గొన్నారు.

# ఉత్కంఠకు తెరలేపుతున్న మెదక్ జిల్లాలో రెండు సర్పంచ్ ల ఫోరం ఎన్నిక పై చర్చ




మెదక్ జిల్లాలో ఉత్కంఠకు తెర లేపుతున్న మెదక్ జిల్లా సర్పంచ్ ల ఫోరం పదవులు జిల్లాలో ఒకే పార్టీ నుండి రెండు జిల్లా ఫోరంలను ఎన్నుకోవడంపై జిల్లా రాజకీయాల్లో పెద్ద దుమారమే లేపుతుంది నేడు రాజకీయాల్లో ఫోరంపదవులకు డిమాండ్ పెరిగింది నర్సాపూర్ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి వర్గంతో ఒక జిల్లా సర్పంచ్ల ఫోరం ఎన్నిక జరిగింది అధికారికంగా జిల్లా సర్పంచుల ఫోరం ఏర్పడ్డ తర్వాత మైనంపల్లి హనుమంతరావు డిసిసి అధ్యక్షుడు రెడ్డిపల్లి ఆంజనేయులు ఆధ్వర్యంలో మరొక వర్గంతో జిల్లా సర్పంచుల మరొక ఫోరం ఏర్పాటు చేశారు జిల్లాలో రెండు సర్పంచ్ల ఫోరంపై జిల్లా అగ్ర నేతలు సుదీర్ఘ ఆలోచన చేయాల్సిన అవసరం బాధ్యత ఎంతైనా వారిపైన ఉందన్నారు జిల్లా మండల ఫోరం ఇవి ప్రాతినిధ్య సంస్థలు మాత్రమే జిల్లాలో సర్పంచుల సమస్యలు ఏవైనా తలెత్తినప్పుడు పరిష్కరించుకోవడానికి ఈ ఫోరం వేదిక నుండి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చే అవకాశం ఉంటుంది గ్రామ అభివృద్ధి సమస్యలు కావచ్చు సర్పంచులకు వివిధ కారణాల వల్ల ఏర్పడే సమస్యలకు ఈ జిల్లా ఫోరం అనేది ప్రభుత్వానికి ప్రజలకు మధ్య ఒక పరిష్కార వేదిక జిల్లా ఫోరం పదవులపై నెలకొన్న సమస్యకు పరిష్కార దిశగా రాష్ట్ర సర్పంచ్ల ఫోరం సంఘ నేతలు ప్రత్యేక చొరవ తీసుకోవాలనేది నాయకుల మరో వాదన ఈ సమస్యపై సర్పంచుల ఫోరం రాష్ట్ర కార్యవర్గం తక్షణమే స్పందించి పరిష్కారానికి దారి చూపాలని మరికొందరీ నాయకుల వాదన జిల్లాలో నాయకులంతా ఐక్యమత్యంగా కలిసికట్టుగా ఉండి ఒక జిల్లా సర్పంచ్ల ఫోరం ఉండేలా చూడాలన్నది పార్టీ కార్యకర్తల ఆకాంక్ష అని తెలిపారు మెదక్ జిల్లాలో కొన్ని నెలల నుండి కాంగ్రెస్ పార్టీ రెండు వర్గాలుగా చీలికగా ఏర్పడి జిల్లాలో కొంతమంది అగ్ర నేతలు ఒకవైపు మరి కొంతమంది అగ్ర నాయకులు మరోవైపు పార్టీలో నాయకుల మధ్య అంతర్యుద్ధం జరుగుతున్నప్పటికీ కాలక్రమమైన ఒకదాని తర్వాత ఒకటి వరుసగా సమస్యలు తెరపైకి వస్తున్నాయి అందులో భాగంగా ఒకటి డిసిసి అధ్యక్షుని పదవి విషయంలో నేడు పంచాయతీ ఎన్నికలు ముగిసిన తర్వాత జిల్లా సర్పంచ్ల ఫోరం మరోసారి తెరపైకి వచ్చింది ఒకే పార్టీలో నాయకులు వర్గాలుగా ఏర్పడడం వలన సమన్వయ లోపం కచ్చితంగా ఉంటుంది అదేవిధంగా జిల్లాలో అభివృద్ధి కూడా కుంటుపడుతుంది జిల్లాలో పార్టీ క్యాడర్ ను కాపాడుకునే అంశంలో నిర్లక్ష్య వైఖరికి దారితీస్తుందన్న సరికొత్త ఆరోపణలు ప్రజా ప్రభుత్వం అని చెప్పుకునే జిల్లా నాయకులు కలిసికట్టుగా ఒక జట్టుగా ఉండకపోవడం అనేది గొప్ప ప్రశ్నార్థకం? మెదక్ జిల్లా కార్యవర్గంపై రాష్ట్ర కమిటీ ప్రత్యేక దృష్టి పెట్టాలి గత కొన్ని నెలలుగా జిల్లా పార్టీ నాయకులు ఎవరికి వారే యమునా తీరే అన్న ధోరణిలో ఉన్న రాష్ట్ర కమిటీ పట్టించుకోకపోవడం గొప్ప దుష్పరిణామం జిల్లాలో ఎంతోమంది అగ్ర నేతలు ఉన్నప్పటికీ పార్టీలో వర్గాలు ఏర్పడటం వలన పార్టీ నాయకుల సంఖ్య పలుచబడడమే కాకుండా పార్టీ బలహీన పడటానికి పతనం అవ్వడానికి ఇలా కారణాలు కనిపిస్తూనే ఉంటాయి జిల్లా ఫోరంపై రాష్ట్ర నాయకులు తప్పకుండా ఈ సమస్య పైన ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నది ఇరువురి వాదన మెదక్ జిల్లా నాయకుల్లో పంతాలు ఈర్షలతో పార్టీని బలహీనపరచొద్దని కార్యకర్తల ఆవేదన జిల్లాలో కాంగ్రెస్ అగ్ర నాయకుల సంఖ్య గణనీయంగా ఉన్నప్పటికీ వర్గాలుగా ఏర్పడటం వలన బలహీనపడి పార్టీ నాయకులు ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజలకు సేవలు అందించాలి కానీ నాయకులు పంతాలు పట్టింపులు బేషాజాలకు తావు లేకుండాలేకుండా కలిసికట్టుగా కృషి చేయాలి జిల్లా అగ్ర నాయకులు ఒక వర్గం అయితే మరో అగ్ర నాయకుల వర్గంలో మండల అధ్యక్షులు సీనియర్ నాయకులు ప్రభుత్వ కార్యకలాపాల్లో రెండు వర్గాలు ఒక వేదికపై ఉండకపోవడమనేది. గమనార్హం రాజకీయాల్లో ఇదొక వివాస్పదమైన దృశపర్ణామమే జిల్లాలో పార్టీలో ఈ రెండు వర్గాల వలన అనేక సమస్యలకు పునాది అవుతున్నాయి అధిష్టానం మేరకు మాత్రమే సమస్యకు పరిష్కారం దొరుకుతుంది వర్గాలుగా ఏర్పడ్డ నాయకుల వల్ల జిల్లా వ్యాప్తంగా సందిగ్ధంలో పడ్డ కార్యకర్తలు పార్టీలో ఈ రెండు వర్గాలు ఒకటి కానంతవరకు ఒకదాని వెంట మరొకటి సమస్యల వలయంగా మారుతుంది అంటున్న పార్టీ నేతలు రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లలేకపోతున్న మెదక్ జిల్లా లో నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అగ్ర నేతలు గత ప్రభుత్వం ముఖ్యంగా నిర్లక్ష్యం వ్యవహరించిన పథకం నూతన రేషన్ కార్డుల ఊసే ఎత్తని గత ప్రభుత్వ వైఖరి చాలా పథకాలు ప్రవేశపెట్టినప్పటికీ ప్రజలకు అవగాహన కల్పించడంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల పాత్ర విఫలం అయితుందని చెప్పవచ్చు జిల్లా లో రెండు సర్పంచుల ఫోరమ్ ఎన్నికపై వాడి వేడిగా చర్చలు జరుగుతున్నాయి జిల్లా పెద్ద నాయకుల పంతలు ద్వేషాలు పార్టీ ప్రమాదంలోకి వెళ్లిపోయే అవకాశాలకు దారితీస్తుంది అందరూ జిల్లా నాయకులు మండల నాయకులు గ్రామ నాయకులు కార్యకర్తలు కలిసికట్టుగా ఐక్యమత్యంగా అన్ని విషయాల్లో పార్టీని బలోపితం చేయడానికి సమన్వయంతో ప్రతి కార్యకర్త అంకితభావంతో ప్రజాసేవలో ఉన్నప్పుడు నాయకులను ప్రజలు ఎల్లవేళలా ఆదరిస్తారు నాయకులు ప్రజలను అదమరిస్తే మాత్రం అడ్రస్ గల్లంతు అయ్యేలా రాజకీయ గుణపాఠాలు కూడా ప్రజల నుండి ఎదుర్కోవాల్సిన దుష్పరిణామాలు కూడా చూడాల్సి వస్తుంది జిల్లాలో కాంగ్రెస్ పార్టీ నాయకుల్లో రాజుకుంటున్న రాజకీయ వైరం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పటికీ మెదక్ జిల్లాలో కొన్ని నెలలుగా కాంగ్రెస్ నేతలు రెండు వర్గాలుగా ఏర్పడి ప్రజాసేవలో ముందు ఉండాల్సిన నేతలే రెండు కూటములుగా ఏర్పడి ఎవరికివారు ప్రజాసేవ చేస్తున్నామని పార్టీని బలోపితం చేస్తామని కార్యకర్తలను కాపాడుకునే కర్తవ్యం బాధ్యత మాపైన నిరంతరం ఉంటుంది అంటూనే జిల్లా నాయకులు ప్రభుత్వ అధికారిక కార్యక్రమంలో రాజిరెడ్డి వర్గం పాల్గొంటే జిల్లా డిసిసి వర్గం దుమ్మా కొడుతుంది ఈ తీరు అనేక కార్యక్రమాల్లో ప్రత్యక్షంగా ఎల్లప్పుడూ కనిపిస్తూనే ఉంటుంది జిల్లాలో ఈ రెండు వర్గాలు పంతాలకు పట్టింపులకు స్వస్తి చెప్పినప్పుడే జిల్లా అభివృద్ధి పథంలో జరుగుతుంది తప్ప నాయకులు రాజకీయ సొంత లాభాల కోసం మాత్రమే రాజకీయం చేసినట్టు తెలియకనే తెలిసినట్టు ప్రజల్లో దుష్ప్రచారాలకు దారితీస్తుంది



## గౌతమి నగర్ శ్రీ అయ్యప్ప దేవాలయం అధ్యక్షులు,కడవేర్ల రవీందర్ రాజీనామా...

గోదావరిఖని .పట్టణం. మన.సాక్షి గొంతుక . గౌతమి నగర్ అయ్యప్పస్వామి దేవాలయం అధ్యక్షులు కడవేర్ల రవీందర్ గత కొన్ని సంవత్సరాలనుండి అధ్యక్షునిగా కొనసాగి దేవాలయం కు సేవలను అందించారు.అనుకోకుండా అనివార్య కారణాల వల్ల శ్రీ స్వామి అయ్యప్ప దేవాలయం ,ఆలయ కమిటీ కమిటీ అధ్యక్ష పదవి నుండి అనివార్య కారణాల వల్ల రాజీనామా చేసినట్లు ప్రకటించారు. ఆయన రాజీనామా



Sri Swamy Ayyappa Temple Society
Regd. No. : 1267/2016
Gouthaminagar, Fertilizer City - 505 210, Dist. Peddapalli (TG)

President : Kadaverla Ravinder, Cell : 9866078960
General Secretary : Asumula Bhadraiah, Cell : 9704878960

Ref. No. Date : 12-01-2026

పత్రిక ప్రకటన

నేను అనగా శ్రీ కడవేర్ల రవీందర్ S/O రాజవీరు నివాసము కృష్ణ నగర్, NTPC, రామగుండం.
నేను గత కొన్ని సంవత్సరాల నుండి గౌతమి నగర్ శ్రీ స్వామి అయ్యప్ప దేవాలయానికి అధ్యక్షునిగా ఉన్నాను. నేను కొన్ని అనివార్య కారణముల వలన గౌతమి నగర్ శ్రీ స్వామి అయ్యప్ప దేవాలయానికి అధ్యక్ష పదవికి రాజీనామా చేస్తున్నాను.

ఇట్లు
కడవేర్ల రవీందర్
సెల్ నెంబర్ :9866078960

## నూతన పట్టువస్త్రాలంకరణ మహోత్సవంలో పాల్గొన్న బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండన్న, సర్పంచ్ గుండెబోయిన వెంకటేశ్వర్లు



నాగార్జునసాగర్ నియోజకవర్గం త్రిపురారం మండలం, రేఖా వెంకటరమణ ఫంక్షన్ హాల్ నందుపెద్దదేవులపల్లి వాస్తవ్యులు అయినటువంటి అంబటి రవి కుమార్ - నాగమణి ఆహ్వానం మేరకు నూతన పట్టువస్త్రాలంకరణ మహోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై చిన్నారులు నిఖిత, మణికంఠ లను ఆశీర్వదించిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండన్న వీరితో పాటు ఈ కార్యక్రమంలో పెద్దదేవులపల్లి సర్పంచ్ గుండెబోయిన వెంకటేశ్వర్లు,ఉప సర్పంచ్ ఇరిగి మహేష్,పంగవానికుంట ఉప సర్పంచ్ వంగాల భాస్కర్ రెడ్డి, శ్రీరాంపల్లి ఉప సర్పంచ్ గజ్జల శివారెడ్డి,బాబుసాయిపేట మాజీ సర్పంచ్ కలగాని శ్రావణ్ కుమార్, తిరుమలగిరి సాగర్ మండలం మాజీ వైస్ యంపిపి యడవెల్లి దిలీప్ కుమార్ రెడ్డి,అనుముల మండలం మాజీ వైస్ యంపిపి తిరుమలనాథ గుడి మాజీ ఛైర్మన్ బుర్రి రామిరెడ్డి, కొత్తపల్లి ఫ్యాక్స్ మాజీ వైస్ చైర్మన్ గజ్జల శ్రీనివాస్ రెడ్డి, మాజీ సొసైటీ కోఆపరేటివ్ నాగెండ్ల కృష్ణారెడ్డి,కొప్పు సోమయ్య,వార్డు మెంబర్లు అంబటి భూషయ్య,దైద రవి,అంబటి వేణు,సింగం అంజయ్య,గౌని రమేష్,పబ్బతి జయ ప్రకాష్,కుర్ర వెంకన్న,సకినాల అంజయ్య,షేక్ ముస్తాఫ,చామల మధుసూదన్ రెడ్డి,షేక్ అబ్దుల్ కరీం,గోపగాని మట్టయ్య, గోపగాని నర్సయ్య మరియు పెద్ద దేవులపల్లి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

### కాకునూరి బాలమ్మ వృత్తి పట్ల వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన

## మలిదశ ఉద్యమకారుడు వర్ర వెంకటరెడ్డి

మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతి నిధి లింగారెడ్డి నక్కల నాగార్జున సాగర్ నియోజకవర్గం అనుముల మండలంహాలియా మున్సిపాలిటి పుర ప్రముఖులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ సెక్రెటరీ, అనుముల గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్, హాలియా మాజీ మార్కెట్ చైర్మన్ కాకునూరి పెద్దనారాయణ గౌడ్, కాకునూరి చిన్న నారాయణ గౌడ్ , కాకునూరి వెంకటేశం గౌడ్, మాతృమూర్తి అయిన కాకునూరి బాలమ్మ స్వర్గస్తులయ్యారని తెలియజేయడానికి చింతిస్తూ కాకునూరి పెద్ద నారాయణ గౌడ్ స్వగృహం అనుముల గ్రామం లో కీర్తిశేషులు కాకునూరి బాలమ్మ పార్థివ దేహానికి



పూలమాలవేసి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకులు వర్ర వెంకటరెడ్డి మరియు హాలియా మున్సిపాలిటీ మూడో వార్డు మాజీ కౌన్సిలర్ అన్నేపాక శ్రీనివాస్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సర్పంచ్ ఎరుకల అంజయ్య ను సత్కారించిన సమాజ సేవకులు...



గోదావరిఖని పట్టణం. మన. సాక్షి .గొంతుక .జాతీయ యువజనోత్సవానికి ఆహ్వానం...ఎలుకలపల్లి గ్రామ పంచాయతీ నూతనంగా ఎంపికైన సర్పంచ్ ఎరుకల అంజయ్య (అంజి)ని స్థానిక ఎన్. టి. పి. సి. ఇందిరమ్మ కాలనీ ప్రేమ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు ప్రముఖ సామాజిక కార్యకర్త దాసరి. స్వప్న మహేష్ ప్రభుత్వ పౌర సరఫరాల రేషన్ డీలర్ బయ్యాపు ప్రభంజన్ రెడ్డి, ట్రస్ట్ సభ్యులు ఆముదల శ్రీనివాస్ లు మర్యాద పూర్వకంగా కలిసి నూతనంగా సర్పంచ్ గా ఎంపికైనందున అలాయ్ బాలయ్ చేసుకొని ఆయనకు శుభాకాంక్షలు తెలియజేసి, శాలువా కప్పి ఆత్మీయ సత్కారం చేసి మిఠాయిలు తినిపించారు. ఆ తరువాత జాతీయ యువజనోత్సవం సందర్భంగా ట్రస్ట్ ఆవరణంలో జరిగే స్వామి వివేకానంద జయంతి వేడుకకు ఆహ్వానించడం జరిగింది. సర్పంచ్ ఎరుకల అంజయ్య సానుకూలంగా స్పందించి ట్రస్ట్ భవిష్యత్ కార్యక్రమలకు తప్పకుండ హాజరు అవుతానని తెలిపారు. ఎలుకల పల్లి గ్రామం లో ప్రత్యేక సందర్భలలో, మహనీయుల స్ఫూర్తిగా ప్రేమ చారిటబుల్ ట్రస్ట్, పర్ఫెక్ట్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో వీలైనాన్ని కార్యక్రమాలు చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమం లో ట్రస్ట్ నిర్వాహకులు దాసరి స్వప్న మహేష్, బయ్యాపు ప్రభంజన్ రెడ్డి, ఆముదల శ్రీనివాస్ స్థానికులు తదితరులు ఉన్నారు.

## అండర్ 19 కబడ్డీ తెలంగాణ రాష్ట్ర కెప్టెన్ గా సెలెక్ట్ అయిన కార్తీక్



మన సాక్షి గొంతుక ప్రతినిధి కొండల్ తెలంగాణ రాష్ట్ర కబడ్డీ జట్టు కెప్టెన్ జాతీయస్థాయి అండర్ 19 కబడ్డీ పోటీలకు నల్గొండ జిల్లా అనుముల గ్రామానికి చెందిన తగుళ్ల కార్తీక్ తెలంగాణ రాష్ట్ర కబడ్డీ జట్టు కెప్టెన్ గా ఎంపిక కావడం జరిగింది. ఈనెల 12 నుండి 16 వరకు హర్యానా రాష్ట్రంలోని పానిపట్ జిల్లాలో జరిగే అండర్ 19 జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు తెలంగాణ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. గత నెల డిసెంబర్ నెలలో వరంగల్లో జరిగిన రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో ఉమ్మడి నల్గొండ జిల్లా తరఫున ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి పోటీలకు కెప్టెన్ ఎంపిక కావడం జరిగింది విద్యార్థి ఎంపిక పట్ల అనుముల స్పోర్ట్స్ క్లబ్ కబడ్డీ కోచ్ కాకునూరి రాము, పిల్లినరేష్,అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ చెన్నుపాటి డొమిని,పిడి వెంకటరామిరెడ్డి,ఖ.రమేష్ గౌడ్,మరియు అనుముల గ్రామ పెద్దలు అభినందనలు తెలియజేశారు.

## విశ్వకర్మల సమస్యలు సీఎం దృష్టికి తీసుకెళ్తా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



మన సాక్షి/వరంగల్/ప్రతినిధి(సంగి నాగేందర్):విశ్వకర్మల సమస్యలు సీఎం దృష్టికి తీసుకెళ్తానని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పేర్కొన్నారు.వరంగల్ లోని కీర్తి గార్డెన్స్‌లో విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం సర్వసభ్య సమావేశం ఆదివారం ఘనంగా జరిగింది.విశ్వకర్మ భగవాన్ పూజతో కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఇటీవల స్వర్గస్తులైన విశ్వబ్రాహ్మణులకు సంతాపం తెలియజేశారు.ఈ సందర్భంగా పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ..విశ్వబ్రాహ్మణులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని పేర్కొన్నారు.అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు అందజేస్తామని వివరించారు.విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎర్రోజు బిక్షపతి చారి మాట్లాడుతూ...విశ్వబ్రాహ్మణ కుల వృత్తులపై జరుగుతున్న దోపిడీని అరికట్టాలని డిమాండ్ చేశారు.వృత్తి భద్రత కల్పించాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరారు.50 సంవత్సరాలు నిండిన విశ్వబ్రాహ్మణులకు పెన్షన్ కల్పించాలన్నారు.విశ్వబ్రాహ్మణ వృత్తికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి,పాలక మండలి నియామకం చేయాలన్నారు.ప్రభుత్వం స్పందించకంటే ఉద్యమ బాట పెడతామనే హెచ్చరించారు.విశ్వబ్రాహ్మణ కులబంధువుల అభిప్రాయాలను సేకరించి,భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు.రాబోయే రోజుల్లో విశ్వబ్రాహ్మణుల హక్కుల సాధన కోసం ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తూ,జాతి అభివృద్ధి దిశగా ముందుకు సాగుతామని ప్రకటించారు.వివిధ జిల్లాల నుంచి వచ్చిన అధ్యక్షులు అభిప్రాయాలను వెల్లడించారు.ఈ సమావేశానికి హాజరైన మానుకోట మాజీ శాసనసభ్యులు బండి పుల్లయ్య,రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు నౌండ్ల సంతోష్ చారి,నందిపేట రవీంద్ర చారి,తల్లోజు చెన్నయ్య చారి,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శృంగారం భాస్కరాచారి,మాటూరు రమేష్ చారి(వరంగల్ జిల్లా)ములుగు జిల్లా మహిళా నాయకురాలు శ్రీమతి గుంటోజు పావని మేడారం సమ్మక్క సారవమ్మ జాతర కమిటీ డైరెక్టర్,శృంగారపు వెంకటేశ్వర చారి (హనుమకొండ)పాములపర్తి వేణుగోపాల చారి (కరీంనగర్)బండోజు ఉపేంద్ర చారి (మహబూబాబాద్)సతీష్ చారి(భూపాలపల్లి)రాజన్న చారి(ములుగు)సాయి అన్న శ్రీనివాస చారి(సిద్దిపేట)గోపాల చారి (సిరిసిల్ల)భీమోజు సురేంద్ర చారి (పెద్దపల్లి)మట్టల రమేష్ చారి(మంచిర్యాల)శ్రీరామోజు భాస్కరాచార్య(కొమురం భీం ఆసిఫాబాద్)భాష పెళ్లి రమేష్ చారి(మేడ్చల్)రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మహత్యకు ప్రయత్నించిన వ్యక్తి ప్రాణాలు కాపాడిన క్యూఆర్టి టీం



మెదక్ జిల్లా ప్రతినిధి మనసాక్షి జనవరి11 ఏడుపాయల ఘనపూర్ అనకట్ట వద్ద ఆత్మహత్యకు ప్రయత్నించిన వ్యక్తిని ప్రాణాలకు తెగించి కాపాడిన క్యూఆర్టి 1 టీమ్‌క్యూఆర్టి సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు ఏడుపాయల వనదుర్గామాత దేవాలయం సమీపంలోని ఘనపూర్ అనకట్ట వద్ద, కామారెడ్డి జిల్లాకు చెందిన బసవయ్య అనే వ్యక్తి కుటుంబ కలహాల నేపథ్యంలో ఆత్మహత్యకు ప్రయత్నించాడు.ఆ సమయంలో అక్కడ విధులు నిర్వహిస్తున్న 1 సిబ్బంది ఏఆర్ఎస్ఐలు శ్రీనివాస్, సాయిలు తదితర సిబ్బంది పరిస్థితిని అప్రమత్తంగా గమనించి వెంటనే స్పందించారు. ప్రమాదకరమైన నది ప్రవాహంలోకి వెళ్లి, తాడు సహాయంతో చాకచక్యంగా వ్యవహరించి ఆ వ్యక్తిని సురక్షితంగా ఒడ్డుకు చేర్చి ప్రాణాలను కాపాడారు.ఈ సంఘటనను ప్రత్యక్షంగా చూసిన స్థానిక ప్రజలు సిబ్బంది చూపిన ధైర్యసాహసాలు, సమయస్ఫూర్తిని ప్రశంసిస్తూ అభినందనలు తెలిపారు. జిల్లా ఎస్పీ అత్యంత అప్రమత్తతతో విధులు నిర్వహించి, ఒక వ్యక్తి ప్రాణాన్ని కాపాడినందుకు క్యూఆర్టి సిబ్బందిని అభినందించారు.

## కురుమ యువజన సంఘం 2026 నూతన క్యాలండర్ ఆవిష్కరణ



**మన సాక్షి గొంతుక న్యూస్/జనగామ రూరల్:**మండలంలోని వడ్లకొండ గ్రామంలో కురుమ యువజన సంఘం అధ్యక్షుడు మోటె రాజు ఆధ్వర్యంలో నూతన క్యాలండర్ ఆవిష్కరణ జరిగింది.ఈ కార్యక్రమంకు ముఖ్య అతిథి గా కురుమ సంఘం రాష్ట్ర నాయకులు బాల్దే.సిద్దిలింగం పాల్గొని క్యాలండర్ ఆవిష్కరణ చేసి కులానికి దిశానిర్దేశం చేయడం జరిగింది.ఈ సందర్భంగా బాల్దే సిద్దిలింగం మాట్లాడుతూ కురుమలంటే నీతికి,నిజాయితీకి మారు పేరు అని,అన్న మాట తప్పరని కొనియాడారు.అదేవిధంగా కురుమ యువత రాజకీయాలలో రాణించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పెద్దకుర్మ సిద్ధిరాములు,గుత్తి ఓదయ్య,మరియు కురుమ యువజన సంఘం గౌరవ అధ్యక్షుడు గొరిగే రమేష్, కార్యదర్శి గుత్తి కుషాకర్,ఉపాధ్యక్షులు బోడ.సత్తయ్య,కర్రె. రమేష్,సహాయ కార్యదర్శి జూకంటి మల్లేష్,కార్యవర్గ సభ్యులు కెమిడి రవి,చిన్నం. శివ,రాసకొండ ఎల్లేష్,గొరిగే మహేష్,జూకంటి కర్నాకర్, బోడ శ్రీను,జూకంటి నర్సయ్య, కర్రె పెద్దాపురం,అశోక్ కుల సభ్యులు పాల్గొన్నారు.